ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 03.02.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలో హైదరాబాద్-యాదగిరిగుట్ట మధ్య ఎంఎంటీఎస్ మూడో దశ పనులను ప్రారంభిస్తారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

2. మేడారం జాతరపై వస్తున్న విమర్శలను పంచాయత్ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు.

3. బీఆర్ఎస్ గతంలో పేదల గృహ అవసరాలను నిర్లక్ష్యం చేసి ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థిస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు.

4. లోక్ సభ లో అనుచిత ప్రవర్ధన కారణంగా బడ్జెట్ సమావేశాల నుంచి 8 మంది విపక్ష ఎంపీలు సస్పెన్షన్ కు గురయ్యారు.

**KISHAN-MMTS:**

హైదరాబాద్-యాదగిరిగుట్ట మధ్య ఎంఎంటీఎస్ మూడో దశ పనులకు త్వరలోనే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ భూమి పూజ చేస్తారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ... బడ్జెట్ కేవలం ఉచితాల కోసం మాత్రం అన్నట్లుగా ఇతర పార్టీలు విమర్శిస్తున్నాయని, ప్రస్తుత బడ్జెట్ ఎన్నికల ప్రయోజనాల కోసం కాకుండా వికసిత్ భారత్ లక్ష్యంతో వ్యూహాత్మకంగా

రూపొందించారని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందిస్తున్న సహకారాన్ని గురించి మాట్లాడుతూ... పీఎం ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి 4.30 లక్షల ఇళ్లు కేటాయించారని మంత్రి అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో తెలంగాణకు పెద్దపీట వేశామని కిషన్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కేంద్రం - రాష్ట్రానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ... కొమురవెల్లి, జోగులాంబ రైల్వే స్టేషన్లు త్వరలో ప్రారంభమవుతాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

**MSV**

**జి. కిషన్ రెడ్డి**

ఈ ఏడాది చివరి నాటికి ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్‌ను పూర్తిచే యాలని నిర్ణయించామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఎయిమ్స్ బీబీనగర్ క్యాంపస్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను మంత్రి ఈరోజు పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... 202 ఎకరాల విస్తీర్ణంలో , 750 పడకల సామర్థ్యంతో , అన్ని రకాల ఆధునిక వసతులతో ఎయిమ్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. మొత్తం 1,110 కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రిని నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని , దేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిమ్‌స్ లు ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రమే బ్రౌన్ ఫీల్డ్ ఎయిమ్స్ నిర్మాణం జరుగుతుండటా న్ని ప్రత్యేకతగా పేర్కొన్నారు. రోగులతో పాటు వారి సహాయకుల కోసం “అమృత్ నివాసం” పేరుతో ప్రత్యేక నివాస వసతులు ఏర్పాటు చేస్తున్నామని , ప్రతి రోజు 18 వందలకు పైగా మంది రోగులు OP సేవలు పొందుతున్నారని మంత్రి తెలిపారు.

MSV

**MEDARAM:**

మేడారం జాతరపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ధనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు. జాతరకు వస్తున్న అంతర్జాతీయ ఆదరణను కొన్ని రాజకీయ పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాలను ఆశిస్తూ డిజిటల్ మీడియా సంస్థల అండతో భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తూ నిరాధారమైన ప్రచారాలు చేశారని మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి ప్రచారాలు చేసినప్పటికి  భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని అన్నారు. స్థానిక దేవతలు ఇప్పుడు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందారని, ఇటువంటి దుష్ప్రచారాలను ఇప్పటికైనా ఆపాలని విమర్శకులను సీతక్క కోరారు. ఈ జాతర సాంస్కృతిక గొప్ప తానాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు భక్తితో దర్శనానికి రావాలని మంత్రి కోరారు.

**MSV**

**CM:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి     రేపు  నల్లగొండ జిల్లా లో పర్యటిస్తారు.     జిల్లాలోని  గూడూరు గ్రామంలో జరిగే పలు అభివృద్ధి        కార్యక్రమాల్లో   పాల్గొన్న అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా  కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్  , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర  పవర్ తో కలిసి       సభ ఏర్పాట్ల ను, సభా స్థలిని  ,  హెలిపాడ్ ను పరిశీలించి అధికారులకు   పలు సూచనలు     చేశారు. ముఖ్యమంత్రి     పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.

**PTC, NLG**

**RAITHUNESTAM:**

రైతునేస్తం కార్యక్రమం ఈరోజు హైదరాబాద్లో నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులతో సంభాషించారు. వ్యవసాయ అనుభవాలను పంచుకోవడం, ప్రభుత్వ లక్ష్యాల ప్రభావాన్ని అంచనా వేసే లక్ష్యంతో ఈ

కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివ సమీకృత వ్యవసాయంపై తన అనుభవాలను పంచుకోగా, ఇఫ్కో రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా ఉపయోగాలను గురించి తెలియజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు యాసంగి వరిలో తెగుళ్ల నివారణపై సాంకేతిక సలహాలు అందించారు. మంత్రి యూరియా యాప్ అమలును స్వయంగా సమీక్షించి ఎరువుల పారదర్శకత, సకాలంలో ఎరువుల సరఫరాపై సంతోషం వ్యక్తం చేశారు.

**MSV**

**PARIKSHA PE CHARCHA:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల ఆరున ప్రసారం కానున్న పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని వీక్షించాలని ప్రజలను కోరారు. ఒత్తిడి లేని పరీక్షల ప్రాముఖ్యతను గురించి ప్రస్తావిస్తూ... పరీక్షలలో సవాళ్లను అధిగమించడదం, సమతుల్యతను కాపాడడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం వంటి వివిధ అంశాలను ప్రధానమంత్రి ఈ కార్యక్రమంలో తెలియజేస్తారు. ఈ సంవత్సరం దేవ్ మోగార్, కోయంబత్తూర్, రాయపూర్, గువహటికి చెందిన విద్యార్థులతో ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్ లో చర్చించనున్నట్లు నరేంద్రమోదీ తెలియజేశారు.

**NSD**

**PONGULETI:**

ఖమ్మం జిల్లా, యేదులాపురం మున్సిపాలిటిలో జరిగిన ఎన్నికల రోడ్ షో లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల తమ పరిపాలనా కాలంలో పేదల గృహ అవసరాలను నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఆరోపించారు. అర్హులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంలో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు మున్సిపాలిటి ఎన్నికల్లో ఓట్ల కోసం అభ్యర్థిస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రజలకు చేసిన అన్యాయాన్ని ఇప్పుడు తమ ప్రభుత్వం సరి చేసేందుకు కృషి చేస్తోందని మంత్రి అన్నారు.

**MSV**

**PONNAM:**

సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. పురోగతిని మరింత వేగవంతం చేసేందుకు రానున్న మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధులను మెరుగుపరిచే లక్ష్యంతో 35 ఎకరాల్లో ఇంజినీరింగ్ కాలేజీ , 250 పడకల ఆసుపత్రి , ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల కాలం లో ఇళ్లను మంజూరు చేయడంలో విఫలమైందని, తాము 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. హుస్నాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం మహిళలకు సెట్విన్ ద్వారా స్వయం ఉపాధిలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. భవిష్యత్ లో హుస్నాబాద్ వరదలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**PTC, SDPT**

**LS-MP SUSUPENSION:**

లోక్‌సభలో అనుచితంగా ప్రవర్తించినందుకు గాను 8 మంది కాంగ్రెస్ ఎంపీల ను సస్పెండ్ చేశారు. మాణిక్యం ఠాగూర్, అమరిందర్ సింగ్ రాజా, గుర్జీత్ సింగ్ ఔజ్ లా, హిబి ఇడెన్, డీఎన్ క్యూరియా కోస్, ప్రశాంత్ పడోలే, చామల కిరణ్ రెడ్డి, సిపిఐ (ఎం) కు చెందిన ఎస్. వెంకటేషన్ లను ఈ బడ్జెట్ సమావేశం మొత్తంగా సభ నుంచి సస్పెండ్ చేశారు. మూడవసారి వాయిదా పడిన అనంతరం మూడు గంటలకు లోక్ సభ సమావేశమైనప్పుడు ప్రతిపక్ష ఎంపీలు వివిధ అంశాలపై నిరసనలు ప్రారంభించారు. స్పీకర్ కుర్చీ వైపు కాగితాలు విసిరిన ఎంపీల క్రమశిక్షణా రాహిత్యంపై ప్రిసైడింగ్ ఆఫీసర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజీజు, మిగిలిన బడ్జెట్ సమావేశాల కాలానికి ఎంపీలను సస్పెండ్ చేయాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభ రేపు ఉదయం 11 గంటలకు వాయిదా పడింది.

బైట్ ... కిరణ్ రిజీజు

**NSD**

**KADIYAM SRIHARI:**

ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేస్తూ... రేపు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. బీఆర్ఎస్ టికెట్ పై గెలిచిన శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే వివేకానంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం 11 గంటల సెషన్ లో తన వాదనలను కూడా వినిపించాలని స్పీకర్ - ఎమ్మెల్యే వివేకానందను కోరారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఇటీవల 10 మందిలో ఏడుగిరికి క్లీన్ చీట్ లభించగా, దానం నాగేందర్, కడియం శ్రీహరి పై పిటిషన్లు కొనసాగుతున్నాయి.

**MSV**

**VINOD:**

రానున్న ఆరు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీలో మంత్రులు , నాయకులు మధ్య అంతర్గత కలహాలు వచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వినోద్ మాట్లాడుతూ... ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు.

**PTC, KMN**

**YADADRI:**

ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని, ఎన్నికల నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని యాదాద్రీ భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.

**PTC, YB**

**KISHAN -MMTS** : Union Minister G. Kishan Reddy today announced that Prime Minister Narendra Modi will soon perform the groundbreaking ceremony for the third phase of the MMTS project connecting Hyderabad to the prominent pilgrimage site, Yadagirigutta. Addressing the media at the state BJP office today, Reddy criticized other political parties for portraying budgets merely as tools for freebies, asserting that the current budget is strategically designed for a 'Viksit Bharat' rather than electoral gains. Highlighting the central government's contributions, he noted that 4.30 lakh houses have already been sanctioned for Telangana under the PM Awas Yojana. He further emphasized the priority given to the state in national highway construction and confirmed that the Komuravelli and Jogulamba railway stations will be inaugurated shortly. MSV 11

**MEDARAM:** State Panchayat Raj Minister Seethakka condemned the targeted misinformation campaigns surrounding the Medaram Jatara, asserting that some individuals and political parties are unable to digest the festival's growing global popularity. Minister said the critics, backed by specific political interests and digital media outlets, have been spreading baseless fears, including predictions of potential accidents, to deter devotees. Despite these attempts to discredit the tribal goddesses, the Minister highlighted that the festival saw a massive turnout, proving that people's faith remains unshaken. She emphasized that the local deities have now transitioned into global icons and urged detractors to stop their malicious propaganda. She concluded by reminding everyone to approach the divine with a pure heart and respect the cultural significance of the event. MSV 12

**KADIYAM SRIHARI**: State Legislative Assembly Speaker Gaddam Prasad issued notices to Station Ghanpur MLA Kadiyam Srihari regarding MLA defections, directing him to appear for a hearing tomorrow. This follows a complaint by BRS MLA Vivekananda, who alleged that Srihari defected to Congress after winning on a BRS ticket. The Speaker also summoned Vivekananda to present his arguments at the scheduled 11:00 AM session. While seven out of ten defected MLAs recently received clean chits, petitions against Danam Nagender and Kadiyam Srihari remain active, with a decision regarding MLA Sanjay still pending. MSV 9



**RYTHU NESHTAM**: Rythu Nestham program held today in Hyderabad, State Agriculture Minister Thummala Nageswara Rao engaged in a meaningful dialogue with farmers from various districts. The session focused on sharing agricultural experiences and assessing the impact of government schemes. During the event, farmer Shiva from Rangareddy shared insights on integrated and organic farming, while IFFCO State Marketing Manager Krupa Shankar detailed the benefits and

application of Nano Urea. Additionally, PJTSAU scientists provided technical guidance on managing pests in Yasangi paddy. Minister personally reviewed the implementation of the Urea App, with farmers expressing satisfaction over the transparent and timely supply of fertilizers. He specifically lauded Ramakrishna from Jagtial for his success in beekeeping and Shiva for his organic farming achievements, urging officials to promote such innovative practices. Furthermore, farmers expressed their gratitude for the newly established red gram (kandi) procurement centers, noting that these centers ensure fair prices while eliminating middlemen. MSV 14

**PONGULETI**: State Revenue Minister Ponguleti Srinivasa Reddy launched a scathing attack on the BRS party during an election road show in Edulapuram Municipality in Khammam district today. He criticized the previous administration for neglecting the housing needs of the poor throughout their ten-year tenure while behaving in an unruly manner. Reddy asserted that the BRS, having failed to provide house sites to eligible beneficiaries in the past, is now desperately seeking votes as elections approach. He accused the former rulers of betraying the dreams of the underprivileged and vowed that the current government remains committed to rectifying these past injustices. MSV 9

**INDIA US DEAL**: Home Minister Amit Shah today hailed the India US Trade Deal, calling it a major boost for the country's technology-driven growth. In a social media post, Shah said that harnessing new force to India's roaring software and services sectors, the India-US Trade Deal pivots the nation to a new boom. He expressed gratitude to Prime Minister Narendra Modi for opening the gateway to endless opportunities for the country's youth, entrepreneurs, and techies.(URDU)NSD 7



**LS- MP SUSPENSION:** Eight opposition MPs of the Lok Sabha have been suspended from the remaining part of the Budget Session for their unruly behaviour in the House. These MPs are Manickam Tagore, Amrinder Singh Raja, Gurjeet Singh Aujla, Hibi Eden, Dean Kuriakose, Prashant Padole and Kiran Kumar Reddy of Congress, and S Venkatesan from CPI(M). When the Lok Sabha assembled after third adjournment at 3 PM, the opposition MPs started protesting over the various issues. Presiding Officer raised objection towards the unruly behaviour of the MPs for throwing out paper towards the Chair. Later, Parliamentary Affairs Minister Kiren Rijiju moved a resolution seeking suspension of eight MPs including 7 Congress and one from CPI(M) from the remaining part of the Budget Session for their unruly behaviour and misconduct in the Lok Sabha. The House approved the resolution with voice vote. After that, the Chair

adjourned the House for the day to meet again at 11AM tomorrow.(BYTE FOR URDU)NSD

**PARIKSHA PE CHARCHA**: Prime Minister Narendra Modi today invited citizens to watch the special Pariksha Pe Charcha episode on 6th of this month. In a social media post, Prime Minister said, it is refreshing to interact with India's youth. He emphasized on the importance of stress-free exams and shared practical insights on overcoming challenges, maintaining balance, and nurturing confidence. Mr Modi informed that this year the interactive sessions were held with Exam Warriors in Devmogra, Coimbatore, Raipur, Guwahati, and at 7, Lok Kalyan Marg in Delhi. NSD 8

**PONNAM PRABHAKAR** : State BC welfare Minister Ponnam Prabhakar highlighted the ongoing development at Husnabad in Siddipet district and appealed for a clean sweep in the upcoming municipal elections to further accelerate progress. He outlined key initiatives, including a Satavahana University engineering college on 35 acres, a 250-bed hospital, and an industrial corridor aimed at improving education, healthcare, and employment. The Minister noted that while previous rulers failed to provide housing for a decade, the current government has sanctioned 500 Indiramma houses in the town. He also emphasized flood prevention measures and self-employment training for women through SETWIN to ensure Husnabad's holistic growth. PTC/SDDPT 10



**YADADRI:** Yadadri Bhuvangiri Additional Collector Bhaskar Rao emphasized that Returning Officers and their assistants play a pivotal role in ensuring smooth elections during a training session for POs and APOs in Yadadri Bhongir district. He urged staff to maintain absolute transparency and strictly adhere to election guidelines to avoid technical errors. Officials were instructed to verify all materials, including ballot boxes and diaries, and ensure that boxes are opened only in the presence of agents. Furthermore, he mandated that polling percentages must be uploaded to the T-Poll app every two hours to maintain real-time accuracy and accountability throughout the process. PTC/YB 9

**AMRIT UDYAN:** The Amrit Udyan, of Rashtrapati Bhavan, is open to the public from today and will be open till March 31st. According to the President's Secretariat, the garden will be open from 10:00 AM to 6:00 PM. The garden will remain closed on Mondays for maintenance and on March 4th on the occasion of Holi. The entry to the Amrit Udyan will be free for all visitors. The slots for the visit can be booked online at visit.rashtrapatibhavan.gov.in or offline through self-service kiosks located at the Rashtrapati Bhawan. For the convenience of the visitors, shuttle bus service from Central Secretariat Metro Station will be available

every 30 minutes. Shuttle Buses could be identified through the banner 'Shuttle Service for Amrit Udyan'. The visitors are allowed to carry mobile phones, electronic keys, purses, handbags, water bottles, baby milk bottles, and umbrellas inside the Udyan. Except for these items, no other item will be allowed. PN 12

**VINOD:** Senior BRS leader and former MP Boinapalli Vinod Kumar predicted internal conflicts among Congress ministers and leaders within the next six months. Speaking during the Karimnagar Corporation election campaign, he accused the Congress party of assuming power through deceptive promises, such as gifting gold to women, which misled voters during the Assembly elections. He asserted that citizens have now realized these falsehoods and are prepared to teach Congress a lesson in the upcoming municipal polls. Confident of a BRS victory, Kumar declared that his party would triumphantly hoist its flag over the Karimnagar Municipal Corporation. PTC/KMN 9



**CM:** Telangana Chief Minister Revanth Reddy is scheduled to visit Miryalaguda in Nalgonda district tomorrow to participate in various developmental activities at Guduru village. Following these programs, he will address a public meeting in the same locality. District Collector Badugula Chandrasekhar and SP Sharath Chandra Pawar personally inspected the meeting venue and helipad to ensure seamless arrangements. The SP has directed police personnel to implement robust security measures to prevent any untoward incidents, while the administration is focusing on providing necessary amenities for the public attending the gathering to ensure a smooth and organized event. PTC/NLG 9

**HEADLINES**

1. Union Minister G. Kishan Reddy says Prime Minister Narendra Modi launches third phase of MMTS soon.
2. A deliberate campaign was carried out against Medaram Jatara, alleges Telangana Panchayat Raj Minister Seetakka.
3. BRS neglected Poor, now seeks vote for Power, says Revenue Minister Ponguleti.
4. Eight opposition MPs suspended from the rest of the budget session.

**ORDER**

KISHAN MMTS – MEDARARM – CM- RYTHU NESHTAM - –- PARIKSHA PE CHARCHA

**BREAK**

PONGULETI – PONNAM - LS MP SUSPENSION – KADIYAM SRIHARI - AMRIT UDYAN - VINOD – YADADRI — INDA US DEAL- OTHER ITEMS IF ANY